# ఘనంగా నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు జన్మదిన వేడుకలు

పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు మారిసెట్లా ఆధ్వర్యంలో

**సామాన్యుడి అస్త్రం దేవీపట్నం** అల్లూరు జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని దేవీపట్నం మండలం, ఇందుకూరుపేటలోని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు లిమరం విజయభాస్కర్‌లి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు లిమారిసెట్లా వెంకటేశ్వరరావు (బుజ్జిబాబు)లి ప్రధాన అతిథిగా హాజరై, పార్టీ నాయకులు, దేవీపట్నం మండల టీడీపీ కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలను నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ, యువత అధ్యక్షుడు విజయభాస్కర్ పార్టీ బలోపేతానికి చేస్తున్న సేవలను కొనియాడి, ఆయనకు భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో స్థానిక యువత, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేవీపట్నం సర్పంచ్ కుంజం రాజమణి కారం పోచమ్మ



కొత్తపల్లి సత్యనారాయణ ముచ్చు చిన్ని రేలంగి రాంబాబు అయినాల శ్రీనివాస్ పోతుల శ్రీనివాస్ సామి రెడ్డి రామకృష్ణ దాకారపు రామకృష్ణ గుర్రం శివ పోతుల శివ కొణతాల చిట్టిబాబు ఈసం వెంకటేశులు పచారి త్రిమూర్తులు మాదాసు సాయి అడ్డగర్ల బాబి కోన సాయి అడ్డపల్లి సత్యనారాయణ అడ్డపల్లి రామకృష్ణ గంధం పూసి బాబు అరిసె ప్రవీణ్ డివిటి అంజిబాబు బూరుగు చిన్ని బెల్లంకొండ మరిడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ శ్రేణులు జన్మదిన వేడుకలు నిర్వహించారు.



**సామాన్యుడి అస్త్రం దేవిపట్నం,** ఇందుకూరుపేట గ్రామపంచాయతీ, తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో, మండల అధ్యక్షుడు శ్రీ గోళ్ల చంటిబాబు ఆధ్వర్యంలో నియోజవర్గ తెలుగు యువత అధ్యక్షులు శ్రీ మఠం విజయభాస్కర్ జన్మదిన వేడుకలను సందర్భంగా నాయకులు అందరి కలిసి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని. మరెన్నో ఉత్తమ పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కీర్తి గంగాధర్,మండల సొసైటీ అధ్యక్షులు మాగపు బాబురావు,మాజీ మండల అధ్యక్షులు తైలం గంగాధర్, మాజీ మండల అధ్యక్షులు ముంద్రు మధుసూదన్ రావు, మరియు దేవిపట్నం మండల కూటమి పార్టీ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# హమాలి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

**సామాన్యుడి అస్త్రం జనగామ** కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ ల అమలు ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి సిఐటియు జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు చిల్పూర్ : హమాలి కార్మికుల సంక్షేమం కోసం వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు హమాలి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఆదివారం మండలంలోని చిల్పూరు వెంకటాద్రి పేట కొండాపూర్ గ్రామాలలో హమాలి కార్మికుల సమావేశాలు నిర్వహించారు వారి సమస్యలను అడిగి యూనియన్ నేతలు తెలుసుకున్నారు హమాలి కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనట్లు విమర్శించారు కేంద్ర బీజేపీ ప్రభుత్వం దుర్మార్గంగా భారత కార్మిక వర్గానికి నష్టం చేసే కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడులను అమలు చేసేందుకు ఉత్తర్వులు జారీ చేయడం సిగ్గుచేటు అన్నారు ఈ దేశానికి తమ శ్రమ శక్తి ద్వారా సంపద సృష్టి కార్మిక వర్గం మెడ పై కత్తి పెట్టడం దారుణమని తీవ్రంగా మండిపడ్డారు కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలని కార్మిక వర్గం కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు మన రాష్ట్రంలో హమాలి కార్మికులు ఏడు లక్షల మంది ఉన్నారని ప్రమాద బీమా ఇన్సూరెన్స్ పిఎఫ్ ఈఎస్ఐ హెల్త్ కార్డులు పని ప్రదేశాల్లో కనీసం సౌకర్యాలు లాంటి అనేక సౌకర్యాలను కల్పించడం లేదని దీంతో కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నట్లు పేర్కొన్నారు ఈ సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్



చేశారు ఈనెల 27వ తేదీన జనగామ పట్టణంలో జరిగే హమాలి యూనియన్ రాష్ట్ర మహాసభల్లో ఈ సమస్యలన్నింటిని చర్చించి భవిష్యత్తు ఉద్యమాలకు కార్మిక వర్గాన్ని సన్నద్ధం చేసేందుకు కార్యాచరణ రూపొందించనున్నట్టు పేర్కొన్నారు ఈ సమావేశంలో హమాలీ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అపరాధపు రాజు వివిధ గ్రామాల హమాలి యూనియన్ నేతలు తోట వీరస్వామి మంద రాజు గుండెబోయిన సదానందం కొండ రవి బుర్ర లింగం నూనె బిక్షపతి కనకం రవీందర్ కందుకూరి శ్రీను, కిష్టయ్య , పోలు సంపత్ హమాలి కార్మికులు పాల్గొన్నారు

## హసన్ పుట్టినరోజు సందర్భంగా పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**సామాన్యుడి అస్త్రం జనగామ** మహమ్మద్ నయుంగారు కుమారుడు హసన్ పుట్టినరోజు సందర్భంగా జనగామలో సేవా కార్యక్రమం ఈరోజు జనగామ జిల్లా కేంద్రంలోని అతిథి గురుకుల అనాధ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం మరియు పండ్ల పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మహ్మద్ వసిమ్ మాట్లాడుతూ పుట్టినరోజును చిన్నారుల మధ్య జరుపుకోవడం చాలా



ఆనందంగా ఉంది. వారికి అన్నదానం చేయడం మనసుకు ఎంతో తృప్తినిచ్చింది అని తెలిపారు. ఆశ్రమ నిర్వాహకులు అందించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు. సేవా కార్యక్రమాలకు స్ఫూర్తిగా నిలుస్తున్న పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కర్రె రాజశేఖర్ జోగు ఉదయ్, రోహిత్, నరేంద్ర పవన్, సాయి, నామాల సిద్ధులు గౌడ్, మను, ఆలకుంట్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు పవన్ కళ్యాణ్ హెల్పింగ్ పీపుల్స్ జనగామ జిల్లా మానవ సేవే మాధవ సేవ

## మూడో విడత ఇందిరమ్మ ఇంళ్లకు మౌలిక వసతులు కల్పించాలని ఇంటి నెంబర్లు కేటాయించాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డికి సిపిఎం వినతి పత్రం ఇవ్వడం జరిగింది



**సామాన్యుడి అస్త్రం జనగామ** జనగామ పట్టణంలో ఐదో వార్డులో మూడో విడత ఇందిరమ్మిండ్లకు మౌలిక వసతులు కల్పించి ఇంటి నెంబర్లు కేటాయించాలని సిపిఎం పార్టీ బృందం చామల కిరణ్ కుమార్ రెడ్డి భువనగిరి ఎంపీ ని ఆదివారం గచ్చిబౌలి తన నివాసంలో కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా మోక కనక రెడ్డి సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ జనగామ పట్టణంలో 2012 2013 సంవత్సరంలో జనగామ పట్టణంలోని ఇండ్లు లేని పేదలను ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి శామీర్పేట శివారు భూములలో పట్టాలు ఇవ్వడం జరిగింది అక్కడ 550 మంది 80 గజాల్లో ఒక్కొక్క రూము వేసుకోవడం జరిగింది వీటికి తక్షణమే జనగామ పట్టణ ఐదో వార్డ్ లో కలుపుతూ ఇంటి నెంబర్లు వేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బోట్ల శేఖర్ జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పాల్గొన్నారు

# తెలంగాణ నిప్పుల వాగై ఉప్పొంగిన డాక్టర్ అందెశ్రీ

**సామాన్యుడి అస్త్రం జనగామ** తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో కలం గళంతో ప్రజల్లో చైతన్యం రగిలించిన తెలంగాణ నిప్పుల వాగై ఉప్పొంగిన లోక కవి డాక్టర్ అందెశ్రీ అని పలువురు కవులు, కళాకారులు అన్నారు ఆదివారం జనగామ గబ్బెట గోపాల్ రెడ్డి భవన్ లో తెలంగాణ రచయితల వేదిక జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ అందెశ్రీ సంతాప సభ జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రచయితల వేదిక రాష్ట్ర కార్యదర్శి జోగు అంజయ్య అధ్యక్షత వహించారు. తొలుత అందెశ్రీకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పశువుల కాపరి నుండి జీవితాన్ని ప్రారంభించి స్వయంకృషితో కలాన్ని చేతబట్టి గళాన్ని విప్పిన గొప్ప వాగ్గేయకారుడు అందెశ్రీ అని కొనియాడారు. ప్రభుత్వం గుర్తించే స్థాయికి ఎదిగి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని అందించిన మహానుభావుడు అందెశ్రీ మరణం సాహితి ప్రపంచానికి తీరని లోటని అన్నారు. అందెశ్రీ మూలాలు జనగామ ప్రాంతం రేబర్తి గ్రామంలో ఉన్నాయని అన్నారు. అందెశ్రీ భౌతికంగా మన మధ్య లేకున్న ఆయన విడిచి వెళ్లిన ఆశయం మనముందు ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి సాంబరాజు యాదగిరి, కవులు కళాకారుల ఐక్యవేదిక, జి.వై.గిరి పౌండేషన్ జి.కృష్ణ, జనగామ రచయితల సంఘం నక్క సురేష్, కవి హృదయం సాహిత్య వేదిక పెట్లోజు సోమేశ్వరాచారి, అభినందన కల్చరల్ సొసైటీ అయిలా సొమనర్సింహచారి, పోతన సాహిత్య వేదిక మాన్యపు భుజేందర్, కవులు కొలిపాక బాలయ్య, మసురం రాజేంద్రప్రసాద్, వసంత, అంకాల సోమయ్య, కానుగంటి





వెంకటేశం, చీటూరు నర్సింహులు, గాదరి సుధాకర్, గూటం రమేష్, చాపల మహేందర్, మామిండ్ల అంజయ్య తదితరులు పాల్గొన్నారు

## జనగామ అమ్మ క్యాంటీన్

**సామాన్యుడి అస్త్రం జనగామ** అరబిందో స్కూల్ ఉపాధ్యాయులు కే వాసుదేవ్ రెడ్డి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు భార్య ఉషారాణి కూతురు తనుజ రెడ్డి కుమారుడు పునీత్ రెడ్డి జనగామ జిల్లా ఆసుపత్రి



యందు వైద్యం కోసం వచ్చిన ప్రజలకు అన్నదానం చేసి ఘనంగా తండ్రిని స్మరించుకున్నారు ఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఈరోజు కే వాసుదేవ రెడ్డి గత మూడు దశాబ్దాలుగా విద్య వ్యవస్థలో అనేకమంది విద్యార్థులు తయారుచేసి ఆదర్శంగా నిలిచారని అదే ఆశయం ఆలోచనలో ఈరోజు వారి కుటుంబ సభ్యులు జనగామ జిల్లా ఆసుపత్రిలో అన్నదానం నిర్వహించి ఘనంగా తమ తండ్రిని స్మరించుకురా అన్నారని ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా కానీ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ సేవా కార్యక్రమం లో అమ్మ ఫౌండేషన్ ప్రతినిధులు కొయ్యడ రవి బింగి నరసింహులు తుంగ సతీష్ ఎండీ అఫ్రోజ్, ఉల్లెంగుల మణీ కోయడం నాని తదితరులు పాల్గొన్నారు

## మానవత్వం చాటుకున్న జీవన్ గ్రీన్ హొూప్ సొసైటీ

**సామాన్యుడి అస్త్రం జనగామ** మానవత్వం చాటుకున్న జీవన్ గ్రీన్ హొూప్ సొసైటీ ఇటీవల మరణించిన ఇల్లందుల మహేందర్ కుటుంబానికి జీవన్ గ్రీన్ హొూప్ సొసైటీ పెద్ద మనసు చాటుకుంది. సొసైటీ సభ్యులు ఈ కుటుంబాన్ని పరామర్శించి, వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. సహాయంలో భాగంగా, సొసైటీ తరఫున వారికి 25 కేజీల బియ్యం బ్యాగును విరాళంగా అందించారు. మహేందర్‌కు భార్య ప్రభావతి, పిల్లలు లీనా, శివ, వర్షిణి ఉన్నారు. ఈ కార్యక్రమంలో బింగి విజయ, లింగమూర్తి,




మేఘమాలా, ఎల్లమ్మ, లక్ష్మిలతో పాటు సొసైటీ ముఖ్య సభ్యులైన దూసారి ధనలక్ష్మి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన జీవన్ గ్రీన్ హొూప్ సొసైటీ సేవలను స్థానికులు, పలువురు ప్రముఖులు అభినందించారు.

# పెళ్లి చేసుకుంటున్నా.. పన్ను కట్టాల్సిందేనా?



పన్ను కట్టడం అందరికీ తెలిసిందే. చాలా మంది ఇంటి పన్ను, ఆదాయానికి మించి ఆస్తులు ఉంటే ఆదాయపు పన్ను కడుతుంటారు. అంతే తప్ప పన్ను చెల్లింపులు అనేవి ఎక్కువగా ఉండవు. కానీ ఇప్పుడు 2025లో వివాహం చేసుకునే జంటలు, వివాహ బహుమతి పన్ను కట్టాల్సిందేనా? అనే డౌట్ చాలా మందిలో ఉంటుంది. అది ఏంటి? వివాహం చేసుకుంటే పన్ను కట్టడం అనుకుంటున్నారా? వితంలో వివాహం అనేది ఒక పెద్ద ఘట్టం, ఇద్దరు వ్యక్తుల నూరేళ్ల జీవితం. ఇక వారి లైఫ్ చాలా ఆనందంగా గడిచిపోవాలి అని చాలా సంతోషంగా రెండు రోజుల పాటు, స్నేహితులు, బంధు మిత్రుల మధ్య ఘనంగా వివాహం జరుపుకుంటారు. ఇక పెళ్లి రోజు చాలా మంది విలువైన కానుకలు ఇస్తుంటారు. అయితే పరిమితికి మించి ఆదాయాలు, బహుమతులు వస్తూ ఉంటాయి. అయితే ఇలాంటి సమయంలో ఆదాయపు పన్ను కట్టాల్సిందేనా అనే డౌట్ చాలా మందిలో ఉంటుంది. చాలా వరకు పెళ్లి బహుమతులపై పన్ను మినహాయింపు ఉంటుంది. కానీ 2025లో వివాహం చేసుకునే జంటలు తమ బహుమతులకు సంబంధించిన పూర్తి ఆధారాలు తమ వద్ద ఉంచుకోవాలి. అటువంటి సమయంలోనే మీరు పన్ను కట్టకుండా ఉండచ్చు, ఒక వేళ మీరు ఎలాంటి రుజువులు చూపించకుండా, వ్యక్తి బంధువు లేదా స్నేహితుల నుంచి 50.000 కంటే ఎక్కువ విలువైన బహుమతులు పొందినట్లు అయితే పన్ను విధించడం ఖాయం అంటున్నారు నిపుణులు. వివాహ బహుమతి పన్ను చట్టం ప్రకారం, దగ్గరి కుటుంబ సభ్యుల నుంచి వచ్చే బహుమతులకు మాత్రమే పన్ను మినహాయింపు ఉంటుంది. అందులో తల్లిదండ్రుల, అత్తమామలు, పిల్లలు, సోదరులు, సోదరీమణులు ఇలా వీరందరూ ఉంటారు. ఇక కొంత మంది వివాహానికి ముందే బహుమతులను అందజేస్తారు. అయితే దీనికి సంబంధించి కూడా సరైన పత్రాలు, ఫొటోలతో సహా రుజువు చేస్తే వీటికి కూడా పన్ను మినహాయింపు ఉంటుందంట. వివాహం అయిన 11 నెలల తర్వాత ఇచ్చే వివాహ బహుమతులకు కూడా పన్ను మినహాయింపు ఉంటుందంట. అయితే అన్నింటికీ మినహాయింపు ఉన్నప్పటికీ, పన్ను కార్యాలయం దానిని గుడ్డిగా అంగీకరించదు, వివాహానికి సంబంధించిన రుజువులు, బహుమతికి సంబంధించిన రుజువులు, క్లెయిమ్ మినహాయింపు, వివాహ కార్డు, అతిథిల జాబితా, బ్యాంకు రికార్డులు, బహుమతుల సందేశాలు చూపించే ఫొటోలు, వీడియోలు తప్పనిసరి అంట. ఒక వేళా ఇలాంటి ఆధారాలు ఏవీ లేకుండా వివాహం సమయంలో చాలా విలువ చేసే బహుమతులు అందుకుంటే తప్పకుండా పన్ను కట్టాల్సిందేనంట. అంతే కాకుండా, బహుమతులు అందుకొని ,వాటిని మీరు విక్రయించినప్పుడు పన్ను నియమాలు మారుతాయంట.

# చలికాలంలో మార్నింగ్ వాక్ మంచిదేనా




తెల్లవారుజామున చల్లటి వాతావరణంలో నడక ఆరోగ్యానికి మంచిదా కాదా అని చాలామందికి సందేహం. నడక రక్త ప్రవాహాన్ని మెరుగుపరిచి, గుండెను బలోపేతం చేస్తుంది. అయితే చలిగాలుల వల్ల కొన్ని ప్రమాదాలు ఉండవచ్చు. నిపుణుల అభిప్రాయం ప్రకారం.. సరైన జాగ్రత్తలు, వెచ్చని దుస్తులు, మాస్క్ వంటి జాగ్రత్తలు తీసుకుంటే చలికాలంలో నడక ప్రయోజనకరంగా ఉంటుంది. నడక అనేది సమయం అవసరం లేని ఉత్తమ శారీరక శ్రమ. అయితే ముఖ్యంగా చలికాలంలో తెల్లవారుజామున చల్లటి గాలులలో నడవడం సరైనదేనా, లేక హానికలిగే ప్రమాదం ఉందా అనే సందేహం చాలా మందిలో ఉంటుంది. ఎందుకంటే ఉదయం పూట రక్త ప్రవాహం సాధారణం కంటే కొంచెం నెమ్మదిగా ఉంటుంది. నడక మన శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తుంది. ఇది రక్త ప్రవాహాన్ని మెరుగుపరుస్తుంది. శరీరంలో శక్తిని పెంచుతుంది. కండరాలను బలపరుస్తుంది. గుండె- ఊపిరితిత్తులు: నడక గుండె, ఊపిరితిత్తుల సామర్థ్యాన్ని బలపరుస్తుంది. గుండెపోటు ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మానసిక ఒత్తిడి, నిరాశను తగ్గిస్తుంది. విటమిన్ డి: ఉదయపు తాజా గాలి, తేలికపాటి సూర్యకాంతి విటమిన్ డి యొక్క మూలాన్ని అందిస్తాయి. ఇది బలమైన ఎముకలకు చాలా అవసరం. శారీరక శ్రమ లేకుండా నిశ్చల జీవనశైలిని గడిపితే అనేక ప్రతికూల ప్రభావాలు తప్పవు. ఊబకాయం, అధిక బరువు, రక్తంలో చక్కెర సమస్యలు పెరుగుతాయి. గుండె, ఊపిరితిత్తుల పనితీరు బలహీనపడి.. గుండెపోటు, స్ట్రోక్ ప్రమాదం పెరుగుతుంది. కండరాల బలహీనత, కీళ్ల నొప్పులు, రోగనిరోధక శక్తి బలహీనపడటం వంటి సమస్యలు ఎదురవుతాయి. లేడీ హార్డింజ్ హాస్పిటల్‌లోని డాక్టర్ ఎల్.హెచ్. ఘోటేకర్ వివరిస్తూ.. ఉదయం చల్లటి గాలిలో నడవడం సాధారణంగా మంచిదే. ఇది రక్త ప్రసరణను మెరుగుపరచి, జీవక్రియను వేగవంతం చేస్తుంది. అయితే ఉబ్బసం, అధిక రక్తపోటు లేదా గుండె జబ్బులతో బాధపడుతున్నట్లయితే, వారు మరింత జాగ్రత్తగా ఉండాలి. సరైన వెచ్చని దుస్తులు లేకుండా నడవడం లేదా వార్మప్ చేయకపోవడం వల్ల కండరాల గాయాలు లేదా జలుబు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే శరీరం పూర్తిగా చురుగ్గా ఉండేలా ఉదయం లేదా మధ్యాహ్నం వేళలో నడకను ఎంచుకోవడం ఉత్తమం.వెచ్చని దుస్తులు: తప్పనిసరిగా వెచ్చని దుస్తులు ధరించండి. వాతావరణం చాలా చల్లగా ఉంటే చేతులు, కాళ్ళను పూర్తిగా కప్పి ఉంచండి. వార్మప్: నడకకు ముందు కండరాల గాయాలు నివారించడానికి తప్పక వార్మప్ చేయండి. నెమ్మదిగా : 10-15 నిమిషాలతో ప్రారంభించి, నెమ్మదిగా నడవండి. హఠాత్తుగా వేగంగా నడవడం మొదలుపెట్టకండి. మాస్క్ - నీరు: చల్లని గాలి గొంతు, ఊపిరితిత్తులకు హాని కలిగించకుండా నిరోధించడానికి అవసరమైతే మాస్క్ ధరించండి. నడక సమయంలో నీరు త్రాగడం మర్చిపోవద్దు. సరైన జాగ్రత్తలు తీసుకుంటే, ఉదయం నడక మీ ఆరోగ్యానికి మరింత ప్రయోజనకరంగా ఉంటుంది.

# రాత్రిపూట ఈ లక్షణాలు కనిపిస్తే లైట్ తీసుకోవద్దు



బ్రెయిన్ ట్యూమర్.. అనేది చాలా తీవ్రమైన వ్యాధి. సకాలంలో చికిత్స పొందకపోతే, రోగి చనిపోవచ్చు కూడా.. బ్రెయిన్ ట్యూమర్ విషయంలో, రాత్రి నిద్రపోతున్నప్పుడు కొన్ని లక్షణాలు కనిపిస్తాయని.. వీటిని విస్మరించకూడదని వైద్య నిపుణులు చెబుతున్నారు. అవేంటి.. ఎలాంటి సందర్భంగా వైద్యులను సంప్రదించాలి..? బ్రెయిన్ ట్యూమర్ (మెదడు కణితులు) చాలా తీవ్రమైన వ్యాధి.. చికిత్స ఆలస్యం కావడం వల్ల మరణం కూడా సంభవించవచ్చు. మెదడు కణితి ఉన్నప్పుడు రాత్రి సమయంలో కొన్ని లక్షణాలు కనిపిస్తాయని వైద్యనిపుణులు చెబుతున్నారు.. ఆ ఈ లక్షణాలను విస్మరించడం వల్ల ప్రాణాంతకం కావచ్చుని.. ఈ విషయంలో అవగాహనతో ఉండాలని పేర్కొంటున్నారు. మెదడులోని కణాలు అకస్మాత్తుగా పెరగడం ప్రారంభించినప్పుడు, దానిని మెదడు కణితి అంటారు. తేలికపాటి కణితులు క్యాన్సర్ కావు.. కానీ.. అవి నెమ్మదిగా పెరుగుతాయి. మరోవైపు, తీవ్రమైన కణితులు వేగంగా పెరుగుతాయి.. ఈ సందర్భంలో ప్రాణాంతకం కూడా కావచ్చు. అయితే.. ఈ కణితుల లక్షణాలు, అవి ఎక్కడ ఉన్నాయో, ఎంత పెద్దవిగా ఉన్నాయి..? క్యాన్సరా కాదా అనే దానిపై చికిత్స ఆధారపడి ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. నిద్రలో అకస్మాత్తుగా వచ్చే మూర్ఛలు మెదడు కణితి లక్షణం. వాటిని తక్కువ అంచనా వేయకండి.. అవి చాలా తీవ్రమైనవి కావచ్చు. అవి స్పృహ కోల్పోవడానికి కూడా కారణమవుతాయి. మీరు తరచూ మూర్ఛను ఎదుర్కొంటే, వెంటనే వైద్య సహాయం తీసుకోండి. తీవ్రమైన తలనొప్పితోపాటు.. రాత్రి నిద్రపోతున్నప్పుడు వాంతులు చేసుకోవడం కూడా బ్రెయిన్ ట్యూమర్‌కు సంకేతం కావచ్చు. ఉదయం నిద్రలేవగానే వాంతులు చేసుకోవడం కూడా బ్రెయిన్ ట్యూమర్‌కు సంకేతం కావచ్చు. తీవ్రమైన తలనొప్పితో కూడిన వాంతులు కూడా బ్రెయిన్ ట్యూమర్ లక్షణం కావచ్చు. నిజానికి, మెదడుపై కణితి కలిగించే ఒత్తిడి వాంతికి దారితీస్తుంది. తరచుగా నిద్రకు అంతరాయం కలగడం బ్రెయిన్ ట్యూమర్ కు సంకేతం కావచ్చు. తరచుగా నిద్రకు అంతరాయం కలగడం, కొంతమందిలో అధిక నిద్రమత్తు, రోజంతా మగతగా అనిపించడం బ్రెయిన్ ట్యూమర్ లక్షణాలు కావచ్చు. వివరించలేని నిద్ర ఆటంకాలు బ్రెయిన్ ట్యూమర్ కు సంకేతం కావచ్చని నిపుణులు చెబుతున్నారు. వీటితోపాటు.. తరచుగా తీవ్రమైన తలనొప్పి, దృష్టి మసకబారడం, ప్రవర్తనలో మార్పులు లాంటి లక్షణాలను గమనిస్తే.. వీలైనంత త్వరగా వైద్యుడిని సంప్రదించి చికిత్స పొందడం ముఖ్యమని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

# చలికాలంలో ముఖం పగిలిపోతోందా



చలికాలం వస్తే చాలు చర్మం పొడిబారడ, ముఖం , పెదవులు పగిలి పోవడం వంటి సమస్యలు ఎక్కువగా ఉంటాయి. దీంతో చాలా మంది ఇబ్బంది పడుతుంటారు. అయితే శీతాకాలంలో చర్మం, ముఖం ఎలాంటి స్కిన్ ప్రాబ్లమ్స్ లేకుండా అందంగా ఉండాలి అంటే తప్పకుండా కొన్ని చిట్కాలు పాటించాలని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. శీతాకాలం మొదలైంది. నవంబర్ నెలలోనే చలి తీవ్రత అనేది చాలా ఎక్కువగా ఉంది. అయితే సీజన్‌లో చాలా మంది స్కిన్ ప్రాబ్లమ్స్‌తో ఇబ్బంది పడుతుంటారు. ముఖం, చేతులు, లిప్స్ పగిలిపోయి, చర్మం పొడిబారడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుంటరు. అయితే ఇలా ముఖం పగలకుండా ఉండాలి అంటే తప్పకుండా కొన్ని చిట్కాలు పాటించాలంట. చాలా మంది చలికాలంలో మాయిశ్చరైజర్ వాడటంలో నిర్లక్ష్యం చేస్తుంటారు. కానీ శీతాకాలంలో ప్రతి రోజూ తప్పకుండా వాడాలి. స్నానం చేసిన వెంటనే చర్మానికి మాయిశ్చరైజర్ అప్లై చేయడం వలన చర్మం పొడిబారకుండా ఉంటుందంట.చాలా మంది చలి ఎక్కువగా ఉందని, చాలా వేడి నీటితో స్నానం చేస్తుంటారు. కానీ ఎట్టి పరిస్థితుల్లో బాగా వేడిగా ఉన్న నీటితో స్నానం చేయకూడదంట. దీని వలన స్కిన్ ప్రాబ్లమ్స్ ఎక్కువ అవుతాయి. అందువలన గోరు వెచ్చని నీటితో స్నానం చేయడం చర్మ ఆరోగ్యానికి చాలా మంచిది. కాలం వస్తే చాలు , వాతావరణం చాలా తేమగా ఉంటుంది. అంతే కాకుండా ఎక్కువ దాహం కూడా వేయదు. దీంతో చాలా మంది ఎక్కువ నీళ్లు తాగడానికి ఇష్టపడరు. కానీ ప్రతి రోజూ తప్పకుండా శరీరానికి సరిపడినంత నీరు తాగాలి. ఇలా ప్రతి రోజూ నీరు తాగడం వలన శరీరం డీహైడ్రేషన్ అవ్వదు, దీంతో చర్మం పొడిబారడం, ముఖం పగలడం వంటి సమస్యలు తగ్గిపోతాయంట.

# మహిళలే ఆటోఇమ్యూన్ వ్యాధులకు ఎందుకు బారినపడుతున్నారు?

ఆటోఇమ్యూన్ వ్యాధులు - అంటే శరీరం యొక్క రోగనిరోధక వ్యవస్థ తన సొంత కణాలనే శత్రువులుగా భావించి దాడి చేసే పరిస్థితి - ప్రపంచవ్యాప్తంగా దాదాపు 75-80 శాతం మంది రోగులు మహిళలే అని అధ్యయనాలు చెబుతున్నాయి. లూపస్, రుమటాయిడ్ ఆర్థరైటిస్, థైరాయిడ్ డిసీజెస్ వంటి వ్యాధులు మహిళలను ఎక్కువగా వేధిస్తుంటాయి. ఇది కేవలం సంఖ్యాపరమైన అంకె కాదు, జీవశాస్త్రపరంగా మహిళా శరీరంలోని కొన్ని ప్రత్యేకతల వల్లే జరుగుతోంది. ముఖ్యమైన కారణాల్లో ఒకటి ఈస్ట్రోజెన్ హార్మోన్. ఈ హార్మోన్ రోగనిరోధక వ్యవస్థను మరింత శక్తివంతంగా చేస్తుంది, ముఖ్యంగా బి-సెల్స్ మరియు టి-సెల్స్ వంటి ఇమ్యూన్ కణాల ఉత్పత్తిని పెంచుతుంది. ఫలితంగా బాహ్య వైరస్‌లు, బ్యాక్టీరియాలపై రక్షణ బలపడినా, ఒకవేళ ఇమ్యూన్ వ్యవస్థలో గందరగోళం ఏర్పడితే తన కణాలపైనే దాడి చేసే ప్రమాదం కూడా ఎక్కువగా ఉంటుంది. పురుషుల్లో ప్రధానంగా ఉండే టెస్టోస్టెరాన్ హార్మోన్ ఈ ప్రతిచర్యలను కొంతమేర అణచివేస్తుంది కాబట్టి వారిలో ఈ వ్యాధులు తక్కువ. ఇక రెండవ కారణం జన్యుపరం. మహిళలకు రెండు ఎక్స్ క్రోమోసోమ్‌లు ఉండటం వల్ల కొన్ని రోగనిరోధక వ్యవస్థకు సంబంధించిన జీన్స్ రెట్టింపు మోతాదులో పనిచేస్తాయి. ఈ జీన్స్‌లో చిన్న మ్యూటేషన్ లేదా అసాధారణ ఎక్స్‌ప్రెషన్ జరిగితే ఆటోఇమ్యూన్ ప్రక్రియలు సులువుగా ట్రిగ్గర్ అవుతాయి. పురుషులకు ఒకే ఎక్స్ క్రోమోసోమ్ ఉండటంతో ఈ రిస్క్ సగం తగ్గుతుంది. చివరగా, మహిళల రోగనిరోధక వ్యవస్థ సహజంగానే పురుషుల కంటే చాలా బలంగా, సున్నితంగా పనిచేస్తుంది - ఇది గర్భధారణ సమయంలో శిశువును రక్షించేందుకు పరిణామంలో ఏర్పడిన గొప్ప లక్షణం. కానీ ఈ అతి-శక్తివంతమైన వ్యవస్థ తప్పుదారి పట్టినప్పుడు దాని దాడి కూడా అతి తీవ్రంగా ఉంటుంది. అందుకే మహిళల్లో ఆటోఇమ్యూన్ వ్యాధులు ఎక్కువగా కనిపించి, తీవ్రత కూడా ఎక్కువగానే ఉంటుంది. ఈ రహస్యాన్ని అర్థం చేసుకోవడం ద్వారానే భవిష్యత్తులో మరింత మెరుగైన చికిత్సలు అందుబాటులోకి వస్తాయి.



